బర్రెలక్కకు భద్రత కల్పించండి

హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొల్లాపూర్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న శిరీష అలియాస్ బర్రెలక్కకు రక్షణ కల్పించాలని శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి. భాస్కర్ రెడ్డి పోలీసులను ఆదేశించారు. తనకు సోషల్ మీడియాలో మంచి ఆదరణ లభించిందని, తన ప్రచారాన్ని కొంతమంది అడ్డుకుంటున్నారని, తన సోదరుడిపై దాడి చేశారని, అయినప్పటికీ పోలీసులు రక్షణ కల్పించ లేదంటూ బర్రెలక్క దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు విచారించింది. అభ్యర్థుల రక్షణ బాధ్యత పోలీసులదేనని కోర్టు స్పష్టం చేసింది. ఎన్నికల ప్రచారం పై నిఘా పెట్టడమే కాకుండా అభ్యర్థులకు రక్షణ కూడా కల్పించాలని స్పష్టం చేసింది. కార్లు తనిఖీలు చేసి విధులు నిర్వహించా మని చెబితే సరిపోదని అభిప్రాయపడింది. పోలీసులు రక్షణ కల్పించలేమని చెబితే తాము ఈసీ ద్వారా కేంద్ర బలగాలను రక్షణ గా ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు ఇవ్వాల్సి వస్తుందని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ అభ్యర్థులకు రక్షణ కల్పిస్తున్నట్టు పోలీసుల తరపున తెలియ జేశారు. పిటిషనర్ సోదరుడిపై దాడి ఘటన కు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారని వివరించారు. పిటిషన్‌ను మూసి వేస్తున్నట్టు ప్రకటించిన కోర్టు వెంటనే భద్రత

కల్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

స్కూళ్లు, కాలేజీల్లో మౌలిక వసతులు కల్పించండి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కూళ్లు, కాలేజీల్లో మౌలిక వసతులు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హైకోర్టు ఆదేశించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కనీస సౌకర్యాలు, భద్రతా చర్యలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని పేర్కొంటూ హైదరాబాద్‌కు చెందిన కీలినీడి అఖిల్, శ్రీ గురు తేజ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్, రామ్‌నగర్, యూసుఎ ్గూడ, మాసబ్‌ట్యాంక్, రాజ్‌భవన్, సోమాజీగూడ, నాంపల్లి, అమీర్‌పేట్, బోరబండ, విజయానగర్, ప్రభాత్‌నగర్‌లోని పాఠశాలలతోపాటు ఆలియా జూనియర్ కళాశాలలో 8,163 మంది విద్యార్థులు చదువుకుంటున్నారనీ. వీటి భవనాల్లో ఎక్కడా అగ్నిమాపక యంత్రాలు, బిల్డింగ్ పటిష్టత సర్టిఫికెట్ లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు గతంలో పేర్కొన్న విధంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో వసతులు కల్పించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గురువారం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్‌ల ధర్మాసనం పై ఉత్తర్వులు జారీ చేసింది. రక్షణ చర్యలతో పాటు అగ్నిమాపకాలు, శానిటేషన్, శుద్ధి చేసిన నీరు తదితరాలు కల్పించాలనీ, నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ గైడ్‌లైన్స్(ఎన్‌డీఎంఏ) పేర్కొన్న పాఠశాల భద్రతా విధానం-2016 నిబంధనల మేరకు అమలు చేయాలని ఆదేశించింది. తీసుకున్న చర్యలపై 4 వారాల్లో నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పాఠశాల, ఉన్నత విద్యా శాఖల ప్రధాన కార్యదర్శులు, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ కమిషనర్, డైరెక్టర్, ఇంటర్ బోర్డు, హోం శాఖ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విపత్తు, అగ్నిమాపక సేవల డీజీ, కేంద్ర మహిళా వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శికి నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

అభివృద్ధి, సంక్షేమం అరుదైన సమతూకం

- దాన్ని సాధించిన రాష్ట్రం తెలంగాణ
- మార్పు తెచ్చిన కేసీఆర్‌కు ఓటేస్తారా? లేక
- పట్టించుకోని అసమర్థులకు వేస్తారా : సంపాదకులతో ఇష్టాగోష్టిలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అభివృద్ధి, సంక్షేమం అరుదైన సమతూకం, దాన్ని సాధించిన రాష్ట్రం తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సంపాదకులు, సీనియర్ పాత్రికేయులతో నిర్వహించిన ప్రత్యేక ఇష్టాగోష్టి కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 25 ఏండ్లలో పట్టణాలు, ఐటీ, వ్యాపార అనుకూల విధానాలకు గానూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును, గ్రామాలు, వ్యవసాయం, పేదల అనుకూల విధానాలకుగాను మాజీ సీఎం వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిని ప్రజలు గుర్తు పెట్టుకుంటారని తెలిపారు. అవన్నీ మళ్లీ కేసీఆర్‌లో కనిపిస్తున్నాయని తెలిపారు. 2014లో హైదరాబాద్ మినహా మిగిలిన 9 జిల్లాలు వెనుకబడి ఉన్నాయనీ, ప్రస్తుతం 33 జిల్లాలు తలసరి ఆదాయం జాతీయ సగటు కన్నా ఎక్కువగా ఉందని తెలిపారు. గతంలో విద్యుత్, నీరు, వ్యవసాయం పట్టించుకోని అసమర్థులకు ఓటేస్తారా? లేక మార్పు తెచ్చిన కేసీఆర్‌కు ఓటేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ప్రగతికి ఓటు వేయాలని ఆయన కోరారు.

గతానికి భిన్నంగా ప్రచార పద్ధతిని ఎంచుకోవడానికి ప్రజలకు, తమకు బోర్ కొట్టకుండా ఉండేందుకేనని కేటీఆర్ తెలిపారు. వివిధ వర్గాలతో కనెక్ట్ అయ్యేందుకేనని చెప్పారు. తామూ మనుషులమేననీ, తప్పులు జరుగుతుంటాయనీ, సరిదిద్దుకోవడమే జీవితమన్నారు. తెలంగాణలో కన్నా ఎక్కువ నియామకాలు జరిపిన రాష్ట్రముంటే చెప్పాలని బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. ప్రభుత్వంతో తమకొచ్చిన ఫలితాల ఆధారంగానే ప్రజలు ఓటస్తారని అభిప్రాయపడ్డారు. 2018లో గెలిచిన సీట్ల కంటే ఎక్కువే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో

పేదరికం ఎక్కువనీ, దాని కారణంగానే నక్సలిజం పుట్టుకొచ్చిందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక మూసీ సుందరీకరణపై దృష్టి పెడతామన్నారు. కోవిడ్ కారణంగా ప్రభుత్వ ఖజానాకు రూ.లక్ష కోట్లు నష్టమొచ్చిందని తెలిపారు. శత్రు దేశంపై ఆర్థిక ఆంక్షలు విధించినట్టుగా కేంద్రంలోని బీజేపీ తమపై ఆంక్షలు పెట్టిందని విమర్శించారు. మేధావులు కొంత మంది తమ బాధను ప్రజల బాధగా చెబుతున్నారనీ, సమాజంలో 99.99 శాతం మందికి ముఖ్యమంత్రిని నేరుగా కలవాల్సిన అవసరమే ఉండదని చెప్పారు. సీఎం నేరుగా కలవకపోతే ప్రజాస్వామ్యమే లేదన్నట్టు చెప్పడం సరి కాదన్నారు.

రేవంత్ రెడ్డి అవినీతిపరుడు కాదా?

సీఎం కేసీఆర్‌ను అవినీతిపరుడంటూ విమర్శిస్తున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అవినీతి పరుడు కాదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఆటో యూనియన్ కార్మికులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. నోట్ల కట్టలతో దొరకిన చిల్లరగాడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. సీఎం కేసీఆర్ రూ.100 కోట్ల తో ఆటో కార్మికులను ఆదుకున్నారని తెలిపారు.

హైదరాబాద్ మెట్రో రైల్ లో మంత్రి కేటీఆర్

మంత్రి కేటీఆర్ శుక్రవారం హైదరాబాద్‌లోని రాయదుర్గం నుంచి బేగంపేట్ వరకు మెట్రో రైల్లో ప్రయాణించారు. ప్రయాణికులతో ముచ్చటించారు. సాధారణ ప్రయాణికునిగా వారితో కలిసిపోయారు. ఆత్మీయంగా పలకరించారు. ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలనీ, మంచి నాయకులను ఎన్నుకోవాలని కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతకు సూచించారు.

హరితనిధిలో 20 శాతం ఆర్టీసీకి కేటాయించాలి

సీఎస్‌కు ఎస్‌డబ్ల్యూఎఫ్ వినతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ హరితనిధిలో 20 శాతం సొమ్మును ఆర్టీసీకి కేటాయించాలని టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వినతిపత్రం సమర్పించారు. పర్యావరణ పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న టీఎస్‌ఆర్టీసీకి హరితనిధి సొమ్ము కేటాయించి, ప్రజారవాణా మెరుగుదలకు కొత్త బస్సులు కొనుగోలు చేయాలని ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు కోరారు. 8 ఏండ్లుగా ఆర్టీసీ కార్మికులకు వేతనాలు పెరగలేదనీ, 2013 వేతన సవరణ బకాయి సొమ్మును చెల్లించలేదనీ, 9 డిఏల బకాయిలు ఇవ్వాల్సి ఉందనీ వివరించారు. ఆర్టీసీ కార్మికుల నుంచి హరితనిధి వసూలుపై కార్మికులకు అవగాహన కల్పించి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆర్టీసీ బస్సుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతున్నదనీ, వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించాలంటే ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాల్సి ఉందని పేర్కొన్నారు. ట్రాగ్టెట్లు పెట్టుకొని మొక్కలు నాటుతున్నారనీ, వాటి సంరక్షణను మాత్రం విస్మరిస్తున్నారని, చెట్ల నరికివేతకు పక్కా ప్రణాళిక లేకుండా ఉన్నదని అభిప్రాయపడ్డారు.

ఎస్సీ వర్గీకరణకు కేంద్రం కసరత్తు..!

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎస్సీ వర్గీకరణకు కమిటీ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ప్రధాని మోడీ సూచించారు. శుక్రవారం క్యాబినెట్ సెక్రెటరీ, ఇతర ముఖ్యమైన అధికారులను పిలిచిన ప్రధాన మంత్రి, మాదిగ సామాజిక వర్గానికి రిజర్వేషన్‌లో ఉప-వర్గీకరణకు సంబంధించిన కమిటీ ఏర్పాటు, ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించినట్టు ప్రభుత్వ వర్గాలు సమాచారం. అయితే అందు కు సంబం ధించి ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల కాలేదు.

రైతు బంధుకు లైన్ క్లియర్..

అనుమతించిన ఈసీఐ
28 లోపు జమ చేయాలని ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో రైతుబంధు సాయం పంపిణీకి అడ్డంకులు తొలగిపోయాయి. రైతు బంధు డబ్బుల పంపిణీ చేసేందుకు భారత ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రైతుబంధు సాయం పంపిణీకి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది. తెలంగాణ సర్కార్ అభ్యర్థనను పరిశీలించిన ఎన్నికల సంఘం పాత పథకమే కావడంతో రైతుబంధు సాయం పంపిణీ చేసేందుకు గురువారం అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ నెల 28 సాయంత్రం ప్రచారం ముగిసే లోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయాలని ఈసీ సూచించింది. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 7,720 కోట్ల రూపాయలు జమ కానున్నాయి.

DAVID MEMORIAL COLLEGE OF EDUCATION FOR WOMEN (B.Ed)

Yacharam Village & Mandal, R.R. Dist. 501509
Ph: 27016340/9503, 9848670306
(Christian Protestant Minority Institution, Approved by NCTE & Affiliated to O.U.)

B.Ed SPOT ADMISSION NOTIFICATION 2023-24

Inviting candidates who have secured above 50% in qualifying exam (40% for reserved category) and qualified in **Ed.CET 2023** to attend Institutional counseling for spot admission on **28 NOVEMBER 2023, at 9:30 AM** at the college address mentioned above. The following not reported candidates are requested to report by **27 NOVEMBER 2023** after which their admission will be treated as cancelled.

S.No	Rank	HT.No	Name of the Student	Methodology	Allotted Category
01	10975	2315402041	YERUPULA JYOTHI	Biological Science	REG_SC_OU_FEMALE
02	19121	2326201129	A SHILPA	Biological Science	REG_BCA_OU_FEMALE
03	23090	2326004119	KURSENGA RUCHITHA	Biological Science	REG_ST_OU_FEMALE
04	605	2315302158	PANDI SUPRAJA	Social Science	REG_SC_UNR_FEMALE
05	17954	2325108280	POTTA DHANALAXMI	Social Science	REG_SC_OU_FEMALE

Sd/- PRINCIPAL

PRINCETON
SCHOOL OF EDUCATION
(Affiliated to Osmania University & Approved by NCTE)
3-9-7/18, SHARADANAGAR, RAMANTHAPUR, HYDERABAD

NOT REPORTED CANDIDATES SPOT ADMISSIONS-2023

The following candidates have been allotted seats by the convener but they did not take admissions in the college, they should take admissions in the college on or before **28-11-2023 5.00 P.M.** falling which their admission will be treated as cancelled and seats will be filled in the spot admissions by the qualified candidates.

S. NO	RANK	HTNO	NAME OF THE STUDENT	METHOD	CATEGORY
1	18266	2325180296	POTHURAJU ANUSHA	BIOLOGY	REG_BCD_OU_GEN
2	18274	2315103082	GUNDEPANGA POOJA	BIOLOGY	REG_BCD_OU_GEN
3	24341	2325301208	MALAVATH DIVYA	BIOLOGY	REG_ST_UNR_FEMALE
4	19070	2325101311	NANDIPATI AMANI	SOCIAL	REG_SC_OU_FEMALE
5	26702	2315104060	KALLUR TEJASHWINI	SOCIAL	REG_SC_OU_GEN

Eligibility: pass in degree and qualified in **EDCET 2023** Examination. Interested candidates may attend for spot admission on **29-11-2023.**

Sd/-Correspondent

TRENDZ DEGREE COLLEGE
(Affiliated to Osmania University)
(Sponsored by Tapasya Educational Society)
5-9-7/3/6, Secretariat Road, Opp Kamath Hotel, Saifabad, Hyderabad - 500064 **College code: 1231**

WANTED PRINCIPAL & FACULTY

Applications are invited from Qualified and experienced candidates for the posts of Lecturers in the following subjects to teach **BS-MS** Courses

PRINCIPAL : Eligibility **MCA or MTech & MA(Economics)** With **Ph.D** in respective field

FACULTY : Eligibility **MCA or MTech & MA(Economics)** with 60%

Subjects : Computer Science, Mathematics, Economics etc.,

Eligibility: The candidates must have minimum 60% of marks in PG in concerned subject Ph.D, and NET/SLET holders are preferred. Salary as per qualification & experience. Interested candidates may send their resume along with copies of their UG/PG/ original degree, Certificates on to the above address (or)
e-mail: hr.hyderabad@tapasyaedu.com, Phone no: +91 888 555 6611 / 888 555 6622
website: www.tapasyaedu.com

Sd/-
Principal / Correspondent

NAVA BHARATHI COLLEGE OF EDUCATION
(Affiliated to Osmania University & Approved by NCTE)
No.37, Burton Road, Bolarum, Secunderabad –500010.
Cell No: 9848993145/9949189914

B.ED. NOT REPORTED CANDIDATES SPOT ADMISSIONS-2023

S. No	Rank	H.T.No.	Name	Metho-dology	Cate-gory	Alloted Category
1	1007	2316002042	Arroju Harshitha	BIO-SCI	BC-B	REG_OPEN_0U_GEN
2	12061	2316004052	Akula Sandya	MATHS	BC-D	REG_BCB_0U_GEN
3	23442	2315203208	Dongri Sangeetha	MATHS	SC	REG_ST_OU_GEN
4	6728	2315202129	Sadanapally Sai Kiran	PHY SCI	SC	REG_ST_OU_GEN
5	19656	2325301692	M Manjunath	SOCIAL	BCA	REG_BCA_0U_GEN
6	20345	2335204042	Aoudathpure Dhanaji	SOCIAL	BCB	REG_BCB_0U_GEN
7	22482	2315101529	Ajmeera Anitha	SOCIAL	ST	REG_BCD_0U_GEN
8	22527	2335301772	Jampula Srikanth	SOCIAL	BCA	REG_BCB_0U_GEN

The above candidates must report to this college on or before **23-11-2023 by 5.00 p.m** if any one fails to report, his/her admission will be treated as cancelled, the eligible Ed-CET 2023 candidates can apply for spot admission and attend the interview on **01-12-2023 at 11.30.am** in the college campus along with Original Certificates
Contact No. 9848993145

PRINCIPAL

ICICI Home Finance | కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్‌ఫ్ఎస్ టవర్, ఆంధేరి-కుర్లా రోడ్, ఆంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.

బ్రాంచ్ ఆఫీసు: 9వ అంతస్తు, యూనిట్ నెం. 1005, వాసవి ఎంపిఎం గ్రాండ్, ఎల్లారెడ్డిగూడ, అమీర్‌పేట్, హైదరాబాద్-500073.

(రూల్ 8(6) నియమం చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు ప్రొవిజన్‌తో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, సెక్యూరిటీ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేయబడిన దిగువ వివరించి స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే **భౌతికంగా స్వాధీనంలోకి** తీసుకోబడినది, అవి దిగువ వివరాల ప్రకారం 'ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే' ప్రతిపాదికన విక్రయించబడును.

(క్ర. సం.)	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారులు/ చట్టబద్ధ వారసుల పేరు/ రుణ ఖాతా నెం.	తెలిసిన రుణ భారాలతో సెక్యూర్డు అసెట్స్ యొక్క వివరాలు, ఒకవేళ ఉన్నచో	బకాయి ఉన్న మొత్తం	రిజర్వు ధర / ధరావత్తు	ఆస్తి తనిఖీచేయు తేదీ & సమయం	వేలం తేదీ & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	వి.అశ్వాన్ కుమార్ (రుణగ్రహీత) వి.వెంకటేశం (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెంబర్: NHKKY00001274216	ప్లాట్ నెం.48, పదమటి భాగం, సర్వే నెం.116 మరియు 117, అన్మగల్, హయాత్‌నగర్ గ్రామం, హయాత్ నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, వార్డు నెం.4, బ్లాక్ నెం.11, హయాత్ నగర్ సర్కిల్, హైదరాబాద్, తెలంగాణ- 500074.	రూ. 31,52,050/- నవంబర్18, 2023	Rs. 27,05,400/- / Rs. 2,70,540/-	డిసెంబర్, 11,2023 తేదీన ఉ.11.00గం. నుంచి మ.3.00గం. వరకు	డిసెంబర్, 29, 2023 మ.02.00గం. నుంచి మ.03.00 గం. వరకు

ఆన్‌లైన్ వేలం అనునది మా వేలం **ఏజెన్సీ గ్లోబ్‌టెక్** యొక్క వెబ్‌సైట్ (**యూఆర్ఎల్ లింక్**-https://BestAuctionDeal.com) పై నిర్వహించబడును. తాకట్టు దారులు/నోటీసీలకు తదుపరి వడ్డీతో పూర్తి బకాయులను **28,డిసెంబర్, 2023న సా.5.00గం.లకు** ముందుగా చెల్లింపుకు చివరి అవకాశం ఇవ్వబడినది, లెనిచో ఈ సెక్యూర్డు అసెట్ షెడ్యూలు ప్రకారం విక్రయించబడును.

నిర్ణిత బిడ్డరుదారులు ధరావత్తు (ఈఎండి)ను అర్‌టిజిఎస్/ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ రిఫర్ చేయండి) **28,డిసెంబర్, 2023న సా.04.00గం.లు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, తొమ్మిదో అంతస్తు, యూనిట్ నెం.1005,** వాసవి ఎంపిఎం గ్రాండ్, ఎల్లారెడ్డిగూడ, అమీర్‌పేట్, హైదరాబాద్-500073 వారికి సమర్పించాలి. దయచేసి గమనించాలి, నిర్ణిత బిడ్డరుదారులు వెబ్‌సైట్ ద్వారా వారి ఆఫర్‌ను దాఖలు చేయనియెడల, అపుడు టెండరు పత్రాల సంతకంచేసిన కాపీని **28,డిసెంబర్, 2023న సా.05.00గం.లు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,తొమ్మిదో అంతస్తు, యూనిట్ నెం.1005,** వాసవి ఎంపిఎం గ్రాండ్, ఎల్లారెడ్డిగూడ, అమీర్‌పేట్, హైదరాబాద్-500073 వారికి సమర్పించాలి. ధరావత్తున హైదరాబాద్ వద్ద చెల్లించబడునట్లు **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్"** వారిపేరున జాతీయ/ షెడ్యూల్డ్ బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) తీయాలి.

తనిఖీ, వేలం యొక్క నియమ నిబంధనలు లేదా టెండర్లు దాఖలుకు సంబంధించిన ఏదేని తదుపరి స్పష్టీకరణల కొరకు దయచేసి **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారిని **022-69974300** పై సంప్రదించండి లేదా **సేల్స్ & మార్కెటింగ్ పార్ట్‌నర్ నెక్జెన్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్** వారిని సంప్రదించాలి.

ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు అధికారం అధీకృత అధికారికి ఉంది.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి దర్శించండి: https://www.icicihfc.com/

తేదీ: 25, నవంబర్, 2023 అధీకృత అధికారి
ప్రదేశం:హైదరాబాద్ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

TCI
LEADERS IN LOGISTICS
ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
CIN: L70109TG1995PLC019116
రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నెంబర్లు 306 &307, 1-8-271 నుంచి 273, 3వ అంతస్తు, అశోకా భూపాల్ ఛాంబర్స్, ఎస్.పి. రోడ్డు, హైదరాబాద్-500 003 (తెలంగాణ)
కార్పొరేట్ కార్యాలయం: టీసిఐ హౌస్, 69, ఇనిస్టిట్యూషనల్ ఏరియా, సెక్టర్-32, గురుగ్రామ్-122 001 (హర్యానా)
టెలిఫోన్: +91 124 2381603-06
E-mail : secretarial@tcil.com,Website: www.tcil.com
(కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులు (శ్రద్ధ వహించడం కోసం)
విషయం: ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్)కు ఈక్విటీ వాటాల బదలాయింపునకు సంబంధించి (ఐఇపిఎఫ్)

2016-17 నుంచి ఏదేండ్ల కాలపరిమితి నుంచి క్లెయిమ్ చేయనటువంటి/ఎన్‌క్యాష్ చేయనటువంటి వాటాదారుల యొక్క డివిడెండ్ల బదలాయింపునకు సంబంధించి **ప్రకటన** ఇవ్వడం జరిగింది.

కంపెనీ యొక్క వాటాదారులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 124లోని నిబంధనలు మరియు దీనితో పాటు చదవదగిన ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (ఐఇపిఎఫ్) (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ అండ్ రీఫండ్) రూల్స్, 2016 మరియు స్టాట్యూటరీ మాడిఫికేషన్స్ లేదా ఎప్పటికప్పుడు చేపట్టిన సవరణలు ("ఐఇపిఎఫ్ రూల్స్") మరియు వీటితో పాటు ఐఇపిఎఫ్‌కు ఈక్విటీ వాటాల బదలాయింపునకు సంబంధించి ఏదేండ్ల కాలపరిమితి వరకు చెల్లింపుజరగని మరియు క్లెయిమ్ చేసుకోనటువంటి కేంద్ర ప్రభుత్వం ద్వారా స్థాపించబడిన **ఐఇపిఎఫ్ అథారిటీకి** సంబంధించి డిమాట్ అకౌంట్ యొక్క డివిడెండ్ల బదలాయింపునకు సంబంధించి ప్రకటన ఇవ్వడమైనది. దీని ప్రకారం, 2016-17 (2వ మధ్యంతరం) నుంచి ఏదేండ్ల కాలపరిమితి నుంచి క్లెయిమ్ చేయనటువంటి డివిడెండ్లు ఐఇపిఎఫ్‌కు బదలాయింపు చేయబడతాయి.

దీనికి సంబంధించి, సంబంధిత వాటాదారులందరికీ కంపెనీ వద్ద అందుబాటులో ఉన్న వారి యొక్క ప్రస్తుత చిరునామాలకు వ్యక్తిగతంగా నోటీసులు మరియు రిమైండర్లు పంపడం జరిగింది మరియు సంబంధిత వాటాదారుల యొక్క వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.tcil.com వద్ద కూడా అందుబాటులో ఉన్నవి. ఇందుమూలంగా వాటాదారులందరికీ తెలియజేయునది ఏమనగా ఎవరైతే తమ యొక్క డివిడెండ్లను క్లెయిమ్ చేసుకోలేదో వారంతా దయచేసి క్లెయిమ్ చేసుకోనటువంటి డివిడెండ్లను **20, ఫిబ్రవరి, 2024 తేదీన** లేదా అంతకంటే ముందుగా కంపెనీకి దరఖాస్తు చేసుకొని పొందవచ్చును. ఒకవేళ పైన పేర్కొన్న తేదీ తర్వాత ఒకవేళ ఎలాంటి అభ్యర్థనలు వచ్చినా వాటిని పరిగణించరం జరగదు మరియు రికార్డులు తీసుకోవడం జరగదని తెలియజయునైది. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే ఒకసారి ఐఇపిఎఫ్‌కు డివిడెండ్ల బదిలీ ప్రక్రియ పూర్తయినట్టయితే కంపెనీ వద్ద లేదా దీని యొక్క రిజిస్ట్రార్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్టీఏ) వద్ద వ్యక్తిగత మొత్తాలకు సంబంధించి, వాటాలకు సంబంధించి మరియు ఇతర ప్రయోజనాలకు సంబంధించి ఎలాంటి క్లెయిమ్‌లు చేయడానికి వీలుండదు. ఏదేమైనప్పటికీ వాటాదారులంతా ఐఇపిఎఫ్‌కు డివిడెండ్ల బదలాయింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత క్లెయిమ్ చేసుకోనటువంటి డివిడెండ్ & వాటాలను దిగువ పేర్కొన్న పద్ధతిని అనుసరించి ఐఇపిఎఫ్ రూల్స్‌ను అనుసరించి క్లెయిమ్ చేసుకోవచ్చును.

పైన పేర్కొన్న సమాచారానికి సంబంధించి/ సందేహాల నివృత్తి కోసం దయచేసి దిగువ పేర్కొన్న సంతకందారును secretarial@tcil.com పై మెయిల్ పంపించాలి లేదా రిజిస్ట్రార్ అండ్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్/ట్స్ మెసర్స్ కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, టవర్-బి, ప్లాట్ నెం.31-32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500 032, టెలిఫోన్: +91 40 67162222, ఇ-మెయిల్: einward.ris@kfintech.com వద్ద సంప్రదించాల్సిందిగా కోరడమైనది.

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తరపున
అర్చనా పాండే
ప్రదేశం: గురుగ్రామ్ **కంపెనీ సెక్రెటరీ & కాంప్లియన్స్ అధికారి**
తేదీ: 24, నవంబర్, 2023

స్టీల్ ఎక్స్చేంజ్ ఇండియా లిమిటెడ్
మన గ్రహాన్ని బలోపేతం చేస్తున్నది
CIN: L74100TG1999PLC031191
నమోదిత కార